RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

PUBLISHED FROM VISAKHAPATNAM

₹ : 5

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER

Call : 9346960601
9866113513.

సంపుటి : 11 సంచిక : 10 2017 జనవరి1-15 పేజీలు : 8

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. సత్యవాక్య పోరాటంలో 11 వ, సంవత్సరం

CHRISTAVANAADU, P B NO. : 2, ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040. WhatsApp : 8333012184
www.christavanaadu.weebly.com / www.christavanaadu.com / www.facebook.com / christavanaadu
christavanaadu@gmail.com / mail@christavanaadu.com / info@christavanaadu.com / christavanaadu1@yahoo.co.in

స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి. లో



వాక్యాన్వేషణ

కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి. లో
ప్రతిరోజు మధ్యాహ్నం1:30 ని॥ లకు

వివరములకు :

ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ : ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
ఫోన్ : 9 666 444 222




రక్షకుడు అనుమాట యేసు అను పదానికి ప్రతిరూపమని పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ తెలియజేస్తుంది. ప్రభువైన యేసుక్రీస్తును రక్షకుడని క్రైస్తవులు విశ్వసిస్తారనుటలో ఎటువంటి సందేహము లేదు. రక్షకుడు అనిపించుకొనుటకు లోకంలో ఎవరికైనా ఎన్నో అర్హతలు ఉంటేనేగాని మనం నమ్మం. కాబట్టి మనం ఎవర్నైనా రక్షకునిగా అంగీకరించాలంటే 2లో

## హంగామాలెక్కువైపోతున్నాయి!



ప్రియులారా! ఈ దినాలలో భక్తి చాలా పేవలంగా ఉంది. పై పై హంగులకు, శారీరక విషయాలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు. కొన్ని కొన్ని కూటాల ఏర్పాట్లు చూస్తూ ఉంటే యింత ఖర్చు అవసరమా? 2లో



## సంతోషకరమైన ముఖము : డా.పి.బి.మనోహర్

కొన్ని సంవత్సరముల క్రితము మొంటానా అను గ్రామములో బంగారము కోసము త్రవ్వుచున్న గని కార్మికులకు ఒక రాయి దొరికినది. ఆ రాయిని పగులగొట్టగా దానిలో బంగారము ఉన్నట్లు కనుగొనిరి. 7లో



పెండ్లిరోజు ( 30-12-2016)
జరుపుకున్న సందర్భంలో
బ్రదర్ ధనరాజు
జయకుమారి
దంపతులకు
మా
అభినందనలు..
ఆశీస్సులు

-సేవకులు, బంధువులు & స్నేహితులు, తెలుగు రాష్ట్రాలు.



నీ మనస్సు నీవే మార్చుకోవాలి. ఎవడూ మార్చలేడు.. బ్రహ్మ, విష్ణుతో సహా!

-డా.గరికపాటి



సువార్త నాదంలో అపస్వరం లేకుండా ప్రకటించడమే నిజమైన సువార్త ప్రకటన.

-డా.నిరీక్షణ కంచర్ల
హైద్రాబాద్



పక్కవాడి ఫెయిల్యూర్ చూసి ఇంట్లో కూర్చుంటే ప్రపంచంలో గెలుపనేదే ఉండదు.

-నాగ చైతన్య
ఆటోనగర్ సూర్య చిత్రంలో



తెలంగాణలో సేవచేస్తున్న పాస్టర్ ఎ.ప్రేమ్ కుమార్ శివలక్ష్మి దంపతుల రెండవ కుమారుడైన
మాస్టర్ ప్రభురాజ్ పాల్ కు
పుట్టినరోజు(20-12-2016) జరుపుకున్న సందర్భంగా మా ప్రార్థనాపూర్వక
ఆశీస్సులు
-సేవకులు, బంధువులు & స్నేహితులు
తెలుగు రాష్ట్రాలు.

విశాఖలో ఫిబ్రవరి 12,13 మరియు 14వ, తేదీల్లో

## యేసయ్య దీవెన పండుగలు



దేవుని పరిచర్యలో దేశవిదేశాల్లో వాడబడుతున్న ప్రముఖ సేవకులు రెవ.జ్యోతిరాజు ముఖ్య ప్రసంగీకులుగా విశాఖ సిటిలో ఫిబ్రవరి నెలలో సభలు జరుగనున్నాయి. ఈ సభల్లో దైవ వర్తమానములతోబాటు సంగీతం, కొరియోగ్రఫీలు ప్రత్యేకంగా ఉండనున్నాయి. విశ్వాసులు ప్రార్థనలతో బలపర్చాలని, పాల్గొనాలని విశాఖ కాపర్లు కోరుతున్నారు.

## 'పర్ణశాలల పండుగ'



విశాఖలో ప్రముఖ సేవకులు అపొ.యనమల ఐజక్ విశాఖ శివారు ప్రాంతమైన ఆనందపురంలో **ఫిబ్రవరి** నెల **9,10,11** మరియు **12వ,** తేదీల్లో 'పర్ణశాలల పండుగ' జరపనున్నారు. ఈ పండుగలో దక్షిణాది రాష్ట్రాల నుంచి అనేకమంది దైవజనులు పాల్గొంటున్నారు. దూర ప్రాంతాల వారికి ఉచిత భోజన, వసతి సదుపాయం.

## చెన్నై "క్రిస్మస్ ఆనందం" వీడియో సిడి ఆవిష్కరణ!



చెన్నై : స్థానిక తెలుగు బాప్టిస్ట్ చర్చ్‌లో 'క్రిస్మస్ ఆనందం' వీడియో సిడిని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి.రవిశేఖర్ ఆవిష్కరించారు. పాటలను చేవూరి సైమన్ పీటర్ రచించారు. స్థానిక కాపరి రెవ.కె.రత్నం ప్రార్థనా ఆశీర్వాదాలతో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంలో రచయిత చేవూరిని పలువురు సత్కరించారు. సెమి క్రిస్మస్‌తో బాటు సిడిని ఆవిష్కరించుటవల్ల విశ్వాసులు సంతోషించారు.



బొమ్మన బ్రదర్స్, జగదాంబ సెంటర్, విశాఖపట్నం.
బొమ్మన సత్యరాజ్ కుమార్ టెక్స్‌టైల్స్ వారి
నూతన సంవత్సర మరియు సంక్రాంతి వేడుకలు



499/- రూ॥లకే 6 లెగ్గింగ్స్ లేదా 5 టాప్స్

బెంగుళూరు పట్టుచీరలు రూ. 299/- 399/- 499/-

ఉప్పాడ పట్టు
వైదికపట్టు
శమంతకపట్టు
కనకధారపట్టు
కామధేనుపట్టు
పసిడిపట్టు
అక్షయపట్టు

50% డిస్కౌంట్
Discount
ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే

UPPADA PATTU
VAIDHIKA PATTU
SAMANTHAKA PATTU
KANAKADHARA PATTU
KAMADHENU PATTU
PASIDI PATTU
AKSHAYA PATTU

ప్రత్యేక కౌంటర్‌లో
శారీస్ మరియు రడీమేడ్స్ 1 కొనండి 1 ఉచితంగా పొందండి మరియు పెళ్లి వస్త్రములపై ప్రత్యేక తగ్గింపు కలదు.

ఫ్యాన్సీ శారీ 139/-
చెందేరి ఫ్యాన్సీ 299/-
ఇక్కత్ ఫ్యాన్సీ 299/-

సంక్రాంతి స్పెషల్ ప్యాకేజీ సేల్
శారీస్, కాటన్ శారీస్, హేండ్‌లూమ్స్, సింథటిక్ శారీస్ మరియు రగ్గులు
రూ. 99/- 139/-

Note : Accept
ALL BANK CARDS

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# రక్షణ టివి 10వ, వార్షికోత్సవం సందర్భంగా న్యూస్ ఛానల్ ఆవిష్కరణ!

స్థానిక రాజీవ్‌గాంధీ పోర్ట్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 17తేదీన రక్షణ టివి న్యూస్ ఛానల్‌ను ప్రారంభిస్తున్నారని తెలిసింది. ఆ సందర్భంలో రక్షణ టివి సి&యం.డి. జక్కుల బెన్‌హర్ విశాఖలో ప్రముఖుల్ని కలుస్తున్నారు. ఛానల్ ఆవిష్కరణకు సంబంధించిన విషయాలను తెలుపుతున్నారు.

**(మొదటి పేజీ తరువాయి)** ఆయా అర్హతలున్నవా లేవా అని పరిశీలించి చూస్తాం. ఉంటే నమ్ముతాం.. లేకపోతే తృణీకరించుటకు సందేహించం! ప్రభువైన యేసుక్రీస్తుని గూర్చి, ఆయన రక్షకుడని బైబిలు ప్రకటించుటను గూర్చి కొంతైనా పరిశీలించి వివరించుటయే ఈ శీర్షిక ముఖ్యోద్దేశము. మీరును మీ మీ అభిప్రాయాలను తెలపాలని ఆశిస్తున్నాం. యేసు అను మాటకు అర్థం రక్షకుడని బైబిలునందు చూస్తాం. దాని వివరణ కూడా అక్కడే గలదు. అదేదనగా...




**తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు (రక్షకుడని) అను పేరు పెట్టుదువనెను. ★**

పరిశుద్ధాత్మ వలన గర్భవతియైన కన్యమరియకు ఆ పేరును గూర్చి దేవదూతచే చెప్పబడినట్లును, అందువలన ఆమె తనకు జన్మించిన శిశువుకు యేసు అను పేరు పెట్టినట్లును మనం బైబిలునందు చూస్తాం. యేసు అనగా రక్షకుడని, తనవారిని వారి **'పాపాలనుండి'** రక్షించేవాడని తెలుసుకున్నాం. యేసు పాపాలనుండి మాత్రమే రక్షించువారా! లేక అన్ని విధాలా మానవులను రక్షింప సమర్థులా అని లేఖనాలను (బైబిలును) పరిశోధిస్తే ఆయన అన్నివిధాలా రక్షింప సమర్థులేయని సుళువుగానే గ్రహించగలరు సుమా!

**దేవోక్తులు యూదుల పరము చేయబడెనని... ★**

బైబిలునందు కనబడ్తుంది. సువార్తలో ఒక చోట యేసుక్రీస్తు ఒక పాపిని క్షమిస్తే ఆనాటి పండితులు, శాస్త్రులు ఆయనను ఖండిస్తూ... పాపాలను తీసివేయు అధికారం దేవునికి మాత్రమే ఉందని ఆయనతోచెప్తూ నీవలా అనుటవల్ల నిన్ను నీవే దేవునితో సమానునిగా చేసుకొని దేవదూషణ చేయుచున్నావని ఆయనను తప్పుపట్టుటకు యత్నం చేసినట్లును లేఖనాలు కనబరుస్తున్నాయి. వారి మాటల్లోను ఒక సత్యం మనల్ని కూడా ఒప్పింపజేస్తుంది. అదేదనగా పాపాల్ని క్షమించుటకు అధికారం ఒక దేవునికి మాత్రమే ఉందన్నది. తనను విభేదించిన శాస్త్రులను ప్రభువేమన్నారో చూద్దాం...

**అయినను పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్యకుమారునికి (యేసు అలా పిలవబడ్డారు) అధికారం కలదని మీరు తెలుసుకొనవలెను. ★**

లేఖనాలను కలిగియున్న శాస్త్రులును పరిసయ్యులును వాటినే సరిగా పరిశోధించక పోవుటవలననే వారు అందున్న క్రీస్తును ఎరుగని వారుగా వున్నారని ఆనాడే యేసుక్రీస్తు వారితో పలికినట్లు బైబిల్‌లో వ్రాయబడినది. వారు ఆయనను ఆచార ప్రకారం రాళ్ళతో కొట్టుదమని చెప్పినప్పుడు ఆయన వారిని ఇలా ప్రశ్నించారు...

**నేను దేవుని కుమారుడనని చెప్పినందుకు, తండ్రి (దేవుడు) ప్రతిష్టచేసి యీ లోకములోకి పంపినవానితో – నీవు దేవదూషణ చేయుచున్నావని చెప్పుదురా?.. ★**

ప్రియులారా! అంత ఖచ్చితంగా ఆయన ఆనాడే తనను విభేదించు వారిని ప్రశ్నించినట్లు మరనేక వచనాలు బైబిల్‌లో చూస్తాము. ఆనాటి నుండి నేటి వరకు చరిత్రలో సంచలనాలకు మారు పేరే మన ప్రభువైన యేసుక్రీస్తని తెలియనిదెవ్వరికి? ఆలోచించాలి! యేసు క్రీస్తుని 'రక్షకుడు' అని పర్ణించుటకు గల కారణలెన్నో ఉన్నను కొన్నిటిని టూకిగా తెలుసుకుందాం! మనం ఎవర్నైనా రక్షకుడు అని నమ్మాలంటే కనీసం ఈ క్రింది అర్హతలు ఉండాలో లేదో మీరూ ఆలోచించండి!

(1) బలవంతుడై వుండాలి (2) నిత్యము జీవించువాడై వుండాలి (3) తండ్రి, తల్లి ఇరువురి లక్షణాలు సంపూర్ణంగా కలిగి వుండాలి (4) ఆరోగ్య ప్రధాతై వుండాలి (5) మన మనసెరిగినవాడై వుండాలి (6) అందరిని సమదృష్టితో చూచేవాడై వుండాలి (7) అంతటా అన్నిటా వుండువాడై ఆశ్చర్యకారకుడవాలి (8) ఆలోచనలకే కర్త ఆయనై వుండాలి (9) సమాధానమివ్వగలవాడై వుండాలి.

మన ప్రభువైన యేసుక్రీస్తు తన బ్రతుకుకాలంలోను సువార్త ప్రకటించు దినాల్లోను పై లక్షణాలన్నియు సంపూర్ణంగా అగుపర్చినట్లు బైబిల్లో స్పష్టంగా చదువగలం. పైన చెప్పబడిన ప్రతీ విషయంలోను మన ప్రభువైన యేసుక్రీస్తు సంపూర్ణత అగుపరచినట్లు బైబిల్లో ప్రస్ఫుటంగా చూస్తాం. లోకంలో ఎందరున్ననూ అందు ప్రభువైన యేసుక్రీస్తుకున్న స్థానం ప్రత్యేకమైనదని మనకు తెలుసు. దైవత్వం యొక్క సర్వపరిపూర్ణతను మానవత్వంలో చూపిన మహామనీషి ఆయన. ఆయనపై ఎవరెన్ని విమర్శలు చేసినను అవన్నియును దూది పింజల్లా ఎగిరిపోవుట మనం చూస్తూనే ఉన్నాం, ఇకముందూ చూస్తూనే ఉంటాం. ఆయన పై పచ్చినన్ని విమర్శలు వేరెవ్వరిపైనా రాలేదని మనకు తెలుసు. ఆయన అత్యున్నతంగా జీవించుటవలననే గదా అవన్నియు నిలువలేక పోయాయి. అందువల్ల నాటి నుండి నేటివరకు ప్రపంచవ్యాప్తంగా అనేక మంది యేసుక్రీస్తుని స్వరక్షకునిగా నమ్ముకున్నారు. ఈ యుగాంతం వరకు నమ్ముతూనే ఉంటారు. తాము నమ్మిన ఆయనను అనేకులకు ప్రకటిస్తూనే ఉంటారు. అది క్రీస్తు శిష్యులుగా వారి ధర్మం. అది వారికి ఆయనచే అప్పగించబడిన పని. ఆ పనిని సక్రమంగా చేయువారిని **'దేవుని జతపనివారని'** బైబిలంటుంది. అట్టి దేవుని జతపనివారలుగా ఉన్న అనేక మందిలో మేము ఒకరమైనందుకు మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం. ఆ పనిలో పాఠకులైన మిమ్మల్ని కూడా సహదాసులుగానే మేము భావిస్తున్నాం. దేవుని జ్ఞానాన్ని సంపూర్ణంగా ఎరుగుతున్న కొలది లోకానికి మన ప్రభువైన యేసుక్రీస్తు రక్షకుడని సులువుగా బోధించగలం.దేవుని సేవ చేయునప్పుడు ఎన్నో విమర్శలు, తర్కవితర్కాలు ఎదురవవచ్చు. వాటికి వెరవక దేవునికి మహిమ తెచ్చే విధంగా **'మన బ్రతుకుతో'** బదులిస్తూ జీవించాల్సిన అవసరత క్రైస్తవులందరికి ఉంది. కాబట్టి సేవకులన్న ప్రతి వారు స్వపరీక్ష చేసుకుంటూనే దేవుని సేవలో ముందుకు సాగాలి. ఒకవేళ ఏవైనా లోటుపాట్లుంటే దేవుని ఎదుట క్షమించమంటూ ప్రార్థించి సరిచేసుకోవాలి. అందుకు తగిన జ్ఞానాన్ని, ఆలోచనలను దేవుడు తన్ను అడుగువారందరికి దయచేస్తూనే ఉంటారన్న బైబిలు మాటను బట్టి 'దేవునికి స్తోత్రము'. – ఆమెన్

Christavanaadu Android App Available on...
www.Christavanaadu.weebly.com

# హంగామాలెక్కువైపోతున్నాయి!



(మొదటిపేజీ తరువాయి) పేద సేవకులు తిండి లేక, పస్తులుండి సేవచేస్తూ ఉంటే ఇటువంటి ఆర్భాటములు అవసరమా?స్టేజీలపై నాటకాలా? సినీమాల్లో పాటలు పాడిన వారిని స్టేజీలపై పాడించడమా? వీరికి ఎంత డబ్బు యిస్తున్నారు. అదే రక్షించబడిన పేద వ్యక్తి పాటలు పాడితే అతనికి / ఆమెకు ఎంత సహాయం చేస్తున్నారు? నేనీ విషయాలు వేదనతో రాస్తున్నాను. మీలో కొంతమంది నన్ను పాతకాల వ్యక్తిగా చూడవచ్చు. నేను పాతకాలపు వాణ్ణే. నేను కాదనడం లేదు. బైబిలు, దేవుని వాక్యము ఎన్నడూ పాతదికాదు. పరిస్థితులను బట్టి, నీవు మారుతున్నావుగాని దేవుని వాక్యము మారుతుందా? రక్షణ కూడికలు అంటూ, రాజకీయనాయకులను పిలిచి, ఏమేమో కార్యక్రమాలు చేయడం ఎంత వరకు సమంజసము. మీరే చెప్పండి. వారు కూడా వాక్యము వింటారు కదండీ అని మీరు అనవచ్చు. వారు వాక్యం వినటానికి రారు. చివర్లో వారికి తోచింది చెబుతారు. ప్రభువుకు ఎంత వరకు మహిమ కలుగుతుందో మీరే ఆలోచించండి. యేసుప్రభువు ని నామమున తప్ప మరే నామమున రక్షణలేదు. మోక్ష ప్రాప్తిలేదు. మోక్షమునకు మార్గం యేసుప్రభువువారే. సత్యాన్ని ఎన్నడూ నీరుకార్చకూడదు. "నేనే మార్గమును, సత్యమును, జీవమును అని ప్రభువు చెప్పారు." దేవుని వాక్య సత్యాన్ని, మన స్వంత జ్ఞానముతో దిగజార్చవద్దు. మీ స్వంత జ్ఞానమునకు వీలు పడేటట్లు ఆ యా రిఫరెన్సులు చూపవద్దు. ఘనత, మహిమ ప్రభావములు ఆ ప్రభువునకే చెల్లును గాక. మనము తగ్గాలి. ఆయన హెచ్చింపబడాలి.

**(యేసు అనుచరులు పుస్తకంలో డా.పి.జోషి (హైద్రాబాద్) గారు రాసిన సంపాదకీయంలో కొంత భాగాన్ని ప్రభువు (వాక్యం) లో మరింత బలపడేందుకు మీకిలా అందించాం -ఎడిటర్.)**

# ఉత్సాహం



**పి.ఇమ్మానుయేలు,**
చీఫ్ మేనేజరు(రిటైర్డ్)
భారతీయ స్టేట్ బ్యాంక్, విశాఖ.

ఏ పని చేయాలన్నా మనలో ఉత్సుకత, కోరిక కలిగి ఉండాలి. కొన్ని సందర్భాలలో అవి ఎంత బలంగా ఉన్నా, తగినంత శక్తి లేదేమోనని ఆ పనినే చేపట్టం. కనీసం ప్రయత్నమైనా చేయం. అంటే పనిచేయడానికి అవసరమైన ఉత్సాహం కొరవడిందని అర్థం. సరిగ్గా అక్కడే మనకు ఉత్సాహం లేక స్ఫూర్తి కావాలి. స్ఫూర్తి అంటే ఉత్సాహం. ఏదన్నా పని చేయడానికి అదే ప్రేరణనిస్తుంది. ఉత్తేజితుల్ని చేస్తుంది.

ఉత్సాహం ఎలా వస్తుంది. ఎవరిస్తారు అన్నదే ప్రశ్న. అదిచ్చే ఒక మంచి పుస్తకం కావచ్చు. మిత్రుడు కావొచ్చు. ఒక్కోసారి ఒక చిన్న సంఘటనా కావచ్చు. ఉపాద్యాయుడైనా కావచ్చు. మన జీవిత భాగస్వామి కావచ్చు. అతి చిన్న ప్రాణి చీమ సైతం మానవాళికి స్ఫూర్తిదాయకమే.

మహానుభావుల వల్ల పొందే ఉత్సాహం చెప్పనలవి కాదు. వారి సమక్షంలో ఉండడం ఒక్కటే కాదు. వారి గురించిన ఆలోచనా అత్యంత స్ఫూర్తిదాయకంగా మారుతుంది.

ప్రజల మనస్సులో ఉత్సాహం కలిగించలేని వ్యక్తి ఎంత ప్రతిభావంతుడైనా ప్రయోజనం ఉండదు. ఆలోచన బయటపెట్టకపోతే అతడి ప్రతిభ లోకానికి తెలియదు. చైతన్యశీలురు ప్రతిక్షణం ఈ సృష్టినుంచి, ఉత్సాహం పొందుతారు. వారే లోకానికి ప్రాతస్మరణీయులు. పూజనీయులు.

నది తన ప్రవాహాన్ని నింపుకొని జీవితంలో ముందుకు వెళ్ళడమేనని అదే ముఖ్యమని చాటుతుంది. సుగంధాన్ని నలువైపులా వ్యాపింపజేసే పూలు మనిషి తన మంచితనాన్ని, మానవత్వాన్ని నలుగురికీ పంచాలని సూచిస్తుంటాయి. ఆకాశంలో ఎగిరే పక్షులు మానవులంతా సమైక్యంగా ఉండాలనేందుకు సూచికలు. అప్పుడే గమ్యానికి, సులువుగా, త్వరగా చేరుకోగలమన్న ఉత్సాహాన్ని అవి కలిగిస్తాయి.

తన వైకల్యాన్ని లెక్కచేయక, అద్భుతమైన సంగీతాన్ని మానవాళికి అందించిన జర్మన్ సంగీతజ్ఞుడు బెతోవెన్. ఆయన ఇరువై సంవత్సరాలకే బధీరుడయ్యాడు. ఆయనకు పేరు ప్రఖ్యాతలు తెచ్చినవన్నీ పూర్తిగా వినికిడి శక్తి పోయిన తరువాత స్వరపరచినవే. వాటి ద్వారానే సంగీత రసప్రవాహంలో శ్రోతల్ని ఓలలాడించాడాయన.

అంధుల కళ్ళతో ఆత్మ విశ్వాసమనే జ్యోతిని వెలిగించిన స్ఫూర్తిదాత హెలెన్ కిల్లర్. ఆమె ప్రతిభకు ఏదీ అడ్డురాదని నిరూపించారు. అంగవైకల్యం గల వారికి, లేని వారికి స్ఫూర్తినందించిన మహానుభావులు వారు.

అల్పంగాతోచే గడ్డి పరక ఎంతగానో ప్రేరణ కలిగిస్తుంది. హుద్‌హుద్ లాంటి తుఫాను వల్ల ఎటు పడితే అటు ఒరిగిపోయే అది, భూమికి దాదాపు సాష్టాంగపడి నమస్కారం చేస్తుంది. తుఫాను తీవ్రత తగ్గి మామూలు వాతావరణం ఏర్పడగానే తిరిగి నిట్టనిలువుగా నిలబడుతుంది. కష్టాలు వచ్చినప్పుడు మనిషి జాతి ఎలా ఉండాలో అది తెలియజేస్తుంది. కష్టాలు ఎదురైనప్పుడు, సంయమనం, సహనం ఉండాలని సూచిస్తుంది. ఆ కష్టాలు తీరిన తరువాత వెంటనే వచ్చే ఉపసమనం వల్ల కలిగే ఆనందాన్ని లోకానికి చూపుతుంది. గడ్డిపరకే అయినా దానిలోని మనో నిబ్బరం మనకు ఎంతో స్ఫూర్తిదాయకం.

చిన్న కొవ్వొత్తి సైతం ఎంతో స్ఫూర్తినిస్తుంది. అజ్ఞానమనే మైనాన్ని కరిగిస్తుంది. జ్ఞాన జ్యోతి వెలుగిస్తుంది.

చాలా కాలంక్రితం బ్రాటీష్ మరియు ఇతర దేశాలనుండి వచ్చిన క్రైస్తవన మిషనరీలు భారతదేశం వచ్చి, అంటరానివాఇ పల్లెలకు వీధివీధికి తిరిగి వైద్యాలయాలు, విద్యాలయాలతోబాటు ప్రభువైన యేసుక్రీస్తు నామాన్ని ప్రచురించి, వారి మూలంగా అలాంటి అంటరాని జాతికి చెందిన వారే చాలామంది ఈ నాడు కలెక్టర్లుగా, ఐ.పి.ఎస్. ఆఫీసర్లుగా, లెక్చరర్లుగా, ఉపాద్యాయులుగా ఇంకా డాక్టర్లుగా కూడా ఉన్నతమైన స్థానాలు అందుకొని, దేవుని కృపతో వెలుగొందుచున్నారు.

చూడగలిగే మనసూ, అందుకోవాలన్న తపనతోబాటు, దైవ కృప ఉండాలేగాని ఈ సృష్టి అంతా స్ఫూర్తిమయమే.

మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకును, మీ కుటుంబాలకును తోడైయుండును గాక!

**లోకోక్తులు :** ◆ విజయానికి తొలిమెట్టు మనపై మనకు నమ్మకం ఉండటమే – ఎమర్సన్ ◆ తనకంటే చిన్నవారిని ఆదరించడం ద్వారానే ఒక పెద్దమనిషి గొప్పతనం తెలుస్తుంది – ఫ్రాంక్లిన్.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# గతించిన కాలమే చాలు!

నూతన సంవత్సరం.. గుడ్ ఫ్రైడే.. ఈస్టర్.. క్రిస్మస్. క్రైస్తవ జీవితాల్లో ప్రతి సంవత్సరం వచ్చి వెళ్లిపోయేవే! మరలా.. మరలా వస్తూనే ఉంటాయి. వెళ్తూనే ఉంటాయి. కాని, కొన్నాళ్లకు మనమే ఉండము. ఇది నిఖార్సైన నిజం. ఓనాడు క్రీస్తు నెరుగనివారము.. నేడు ఎరిగినవారము అంటూ సంవత్సరాలకు సంవత్సరాలే గడిపేందుకు గతించిన కాలమే చాలు! మేమెందుకు క్రైస్తవులమయ్యాము అని ఆలోచించే కొలదీ నూతన విషయాలెన్నో బయల్పడుతూనే ఉంటాయి. వాటిని తూ.చ. తప్పక ఆచరించుటకు.. ఆ ఆచరణను ఇతరులకు స్పష్టంగా కనబడేందుకే మనల్ని దేవుడు పిలుచుకొన్నాడన్నది దేవుని మనసెరిగినవారి బోధ.. బాధ కూడాను! దీన్ని తోసిరాజని అనేకులు తమ గురించి తామే గొప్పల్లా అనిపించే మాటలు చెప్పుకొనుట చూస్తున్నాం.. వింటున్నాం. వారి గొప్పలు మాటల్లోనే ఉంటాయి. చేతల్లో అవి శూన్యం అని గమనించేవారికి ఇట్టే తెలిసిపోతుంది. 'దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించెను' అన్నది దేవుని మాట. దాన్ని చేతల్లో ప్రకృతి ద్వారా చూపారు దేవుడు. ప్రకృతిలో ప్రతి దానికి ఓ నియమం. ఆ కట్టడలను అవి దాటట్లేదు. కాబట్టే మనతోబాటు జీవరాసులన్నీ హాయిగా బతికేస్తున్నాయి. ప్రకృతి నియమం దాటిననాడు విలయమే. మాట్లాడ్డానికి, చూడ్డానికి ఎవరూ మిగలరు. ఈ రాతలూ ఉండవు. దేవుడు ప్రేమించాడన్న దానికి ప్రకృతి ఓ చక్కని సాక్ష్యం. విశ్వం అంతకు మించిన సాక్ష్యమిస్తుంది ఎరిగిన కొలదీ. లోకాన్ని ఎంతో ప్రేమించిన దేవునికి వారసులంగా చెప్పుకొంటున్న మనల్ని కూడా ఆయన ఎదుట కనబడే సహోదరున్ని ప్రేమించమన్నారన్నది గుర్తుంచుకోవాలి. ప్రేమించడమంటే మాటల్లో కానేకాదు.. చేతల్లో! మాటల్లో ప్రేమించేందుకు గతించినకాలమే చాలు!! చేతల్లో ప్రేమించని వారందరూ ఇకపైనైనా ఇతరుల యెడల తమ ప్రేమను చేతల్లో కనబర్చాలి. అది తమ కుటుంబీకులకే గాక మరనేకులకు మాదిరి కావాలని కోరుకొంటూ...

– ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

## దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

బ్రదర్ వై.శీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



# నామకార్థానికా దేవుడు?

తల్లి గర్భంనుండి బయటకు వచ్చిన బిడ్డను చూచిన వారందరూ ఆ బిడ్డ అలా ఉన్నాడు, ఇలా ఉన్నాడని అనుకొనుట చూస్తుంటాం. ఆ శిశువును ఎంతో జాగ్రత్తగా చూడాలన్న ప్రేమ కన్పరుస్తారు. భవిష్యత్‌లో ఏలోటూ లేకుండేట్లు ప్రతీ విషయంలో ఎన్నో ప్రణాళికలేస్తారన్నది జగద్విదితం. కాని ఆ శిశువుకి తన తల్లిదండ్రులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలియదు. ఆ శిశువు నవ్వుతుంటే ఆ తల్లిదండ్రులు ఎంతో మురిసిపోతుంటారు. ఆ శిశువు కోరికలను తీర్చుటకై ఎంతో ప్రయాసపడుతుంటారు. తద్వారా వారెంతో ఆనందం పొందుతుంటారు. వారి కోరికలను కూడా వదిలి వారి బిడ్డ కోరికలను తీర్చుటకు ఆరాటపడుతుంటారు. అలాగే భూమ్మీద పుట్టిన ప్రతి మనిషికి కోరికలు అనేకంగా ఉంటాయి. వాటిని పొందుటకు అనేక శ్రమలు పడుతుంటారు. అది పొందకపోతే, పొందిన వాటితోనే జీవితాన్ని గడిపేస్తారు. స్థిరపడి ఒక స్థాయికి వచ్చిన తరువాత వారికి పెళ్ళి, పిల్లలు. ఆ పిల్లలను పెంచుటలో అనేక విధములైన జాగ్రత్తలు. వారిని మంచి స్థితిలో చూడాలని ఆశలు. ఆ పిల్లలు స్థిరపడిన తరువాత వారిమీద ఆదారపడి, ఉన్న కొద్ది జీవితాన్ని జీవించటం. అటూ తరువాత వారికి మరణం సంభవించి ఈ లోకంలో తమ జీవితాన్ని చాలించి వెళ్ళిపోతారు. వారు మరణించిన తరువాత సంతాప సభలు చేస్తూ, కుటుంబ సభ్యులు రెండుమూడు రోజులు గుర్తుంచుకుంటారు. తరువాత ఎవరి పని వారిది. ఇది తరతరాలుగా జరుగుతున్నదే. ఇందుకేనా మన జన్మ? తరతరాలుగా ఇలా జీవించుటకేనా? అలా ఎన్నటికీ కాకూడదు. శిశువు పుట్టక మునుపు తల్లి గర్భంలో దేవుడే ఆధారం. బిడ్డలు పెరిగి పెద్దైన తర్వాత జీవించే జీవితంలో మాత్రం 'దేవుడు' అన్న పదానికే అనేకుల్లో చోటులేకుండుట చూస్తుంటాం. యేసుని నమ్మిన వారనేకుల్లో సహితం దేవునిపై ఆధారపడటం అంతగా కన్పడదు. నామకార్థానికే వారికి దేవుడు. ఇది దేవునిపై ఆధారపడుతూ జీవిస్తున్న వారికి కొంత బాధగా ఉంటుంది. మీరూ కూడా ఆలోచించాలి! మీ జీవితంలో 'దేవుడు' అన్న పదానికి ఎంత విలువుంచారో? ఎంత వరకు ఆధారపడ్డారో? గర్భంనుండి ఎంతో జాగ్రత్తగా బయటకు తీసిన దేవుడు మనలను జీవితాంతం జాగ్రత్తగా చూడరా? గ్రహింపులోపంవల్లే ఈ కొద్ది జీవితాన్ని గొప్పగా మలచాలని ప్రయాసపడుతూ మన:శాంతిని కోల్పోయేవారెందరో కన్పడుతుంటారు. ఇది వారి సుఖజీవనానికి వారినే ఉత్తరవాదులు చేస్తుందనుట నిజం కాదంటారా? అవుననే చెప్పాలి. ఎంత డబ్బున్నా సుఖంగా జీవిస్తున్నారని చెప్పలేరు. అన్ని ఎదుటే ఉంటాయి. గాని మన:స్ఫూర్తిగా తినలేరు. ఈలోకంలో చరస్థిరాస్తులు ఎన్నున్నా అనేకులకు వాటిని అనుభవించే అవకాశం ఉండకపోవుట చూస్తున్నాం. దానిక్కారణం ఆరోగ్యం లేక మరేదైనా కావచ్చు. ఈలోకంలో చరస్థిరాస్తులకై వెంపర్లాడనివారు దేవునిలో ఎంతో సంతోషంగా ఎదుగుతుంటారు. పైన చెప్పుకున్నట్లు అన్నీఉన్నా కూడా ఏమీ అనుభించలేనివారు తమ కున్న చరస్థిరాస్తులను దైవాశీర్వాదంగా చెప్పుకొనుట అనేక సార్లు వింటుంటాం. ఇది ఆశీర్వాదమా?! అన్నీ ఉండి అనుభవించే స్థితి లేకపోతే దానిని దేవుడు ఆశీర్వాదమనలేదు. ఏదీ లేకపోయినా కుటుంబం యావత్తూ ప్రార్థనచేస్తూ సంతోషంగా భోజనం చేయుట ఆశీర్వాదమని దేవుడు తన గ్రంథంలో వ్రాయించారు. లోకంలో మన జీవన విధానం ఎలా ఉండాలోనన్నది తెలిపేందుకు అవసరమైన ప్రతీ మాట దేవుడు బైబిల్లో వ్రాయించారు. మనం వాటిని అనుసరిస్తే చాలు. మన బ్రతుకులు ఆనందంగా ఆశీర్వాదకరంగా ఉంటూ లోకస్థులకు మాదిరిగా కన్పడతాయి. ఇది క్రైస్తవులందరూ ఎరుగుట అవశ్యం.

**మీరును మీ దేవుడైన యెహోవా మిమ్మునాశీర్వదించి మీకు కలుగజేసిన మీ కుటుంబములును మీ దేవుడైన యెహోవా సన్నిధిని భోజనముచేసి మీ చేతి పనులన్నిటియందు సంతోషింపవలెను. ★**

దేవుడు ఆశీర్వదించి మనకు కలుగజేస్తున్నది కుటుంబమని పై వాక్యం నిర్ద్వంద్వంగా తెలుపుతుంది. కాబట్టి దైవాశీర్వాదమైన 'కుటుంబమును' తృణీకరించకండి. ఆశీర్వాదమంటే 'కుటుంబము.' పై వాక్యంలో వలే ఉండేందుకు కుటుంబంలో ప్రతీవారు ప్రయత్నించాలి. 'కుటుంబము' అలానే ఉండాలి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :** క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

4 క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
1-15 జనవరి 2017



మనకు ఏదైనా ఆలస్యం అవుతుందంటే.. అది దేవునికి పని. ఆయనే తగిన సమయమందు దాన్నిస్తారు.
– రెవ.డి.ఎస్.ఎన్.రాజు, గాజువాక.

### పరలోకపు తాళపుచెవి కలిగినవారు యేసుక్రీస్తు శిష్యులే!

# నూతన సంవత్సరంలోనైనా...!



బిషప్.ఎం.ఎ.పాల్

బిషప్ ఎం.ఎ. పాల్ గత సం॥ ఆఖరు దినాన నూతన సంవత్సరంలోనైనా అందరూ యేసుక్రీస్తుకు శిష్యులు కావాలని ఆకాంక్షించారు. అందుకు అవసరమైన బోధ చేసారు. అందెన్నో విషయాలున్నా.. స్థలాభావాన్నిబట్టి కొన్నింటిని ఇలా మీకందిస్తున్నాం. అవి దేవునిలో అనగా వాక్యంలో మరింత బలపరుస్తాయన్నది ఆనాడు అవి విన్న సేవకులిచ్చిన సాక్ష్యం. అవేంటో చదివేయండి మరి!

❑ బిషప్ ఎం.ఎ.పాల్ ఓనాడు ప్రార్ధనలో – ప్రభువా నీకోసం నేనెంతో చేయాలనుకొంటున్నాను అన్నారట. దానికి జవాబుగా – నీవేమీ చేయలేవు. నీ ద్వారా నేను చేస్తానన్నది ప్రభువిచ్చిన సమాధానం అట. అవును, దేవుడే మన ద్వారా ఏదైనా చేయించగలరు అన్నది మనమెప్పుడూ గుర్తుంచుకోవాలి. అందుకనుకూలంగా మన బ్రతుకులను ఎల్లప్పుడూ వాక్యానుసారం మార్చుకొంటుండాలి.

❑ విశ్వాసులుగా మనం ఎన్నాళ్లున్నా ఏం ప్రయోజనం? యేసు తనకు శిష్యులు కావాలని కోరుకున్నారు. మనం శిష్యులం అవగలిగామంటే చాలు.. అన్నీ మనచే చేయిస్తూ లోకాన్ని ఆశ్చర్యపరిచే విధంగా మనల్ని కడవరకూ వాడుకొంటారు యేసు.

❑ హిస్టరీని తెరిచినవాడు మన ప్రభువైన యేసు. అలాగే హిస్టరీని మూసేవాడూ ఆయనే. ఆ రెంటికి మధ్యలో తన సేవ చేయుటకు ఆయనే మనల్ని ఏర్పరచుకొన్నారు. మనం సంపూర్ణ విశ్వాసంతో శిష్యులముగా తయారై పరిచర్య చేయాలన్నది ఆయన కోరిక. ఆయన లేకుండా ఏమీ కలుగలేదన్నది యోహాను సువార్త 1:3లో చూస్తాం. దాన్ని గ్రహించి ఆయనతో కలసి మనం సేవ చేయాలి. నేను చేస్తున్నా అని ఏనాడూ అనకూడదు. 'నేను' అన్న అర్హత ఒక్క దేవునికే ఉంటుంది. మనకు ఉండదు. అయినా మనలో ఎవరైనా నేను అంటున్నారంటే వారిలో సాతాను బలంగా పనిచేస్తున్నాడని మనం తెలుసుకోవాలి.

## శిష్యులకే పాపాల్ని క్షమించే అధికారముంటుంది

దేవుని చేయి మనమీదికొస్తే మన జీవితమే మారిపోతుంది. గమ్యం తెలుస్తుంది. సేవ బలంగా చేయగలం. శిష్యులమై ఇతరుల పాపాల్ని సహితం క్షమించే అధికారమొస్తుంది. అది నాడు ఆయన శిష్యులకిచ్చారు. నేడు దాన్ని మనకూ ఇస్తున్నారు. ఇతరుల పాపాల్ని క్షమించే స్థితికి ఎదగడం ఆధ్యాత్మికతలో అత్యున్నత స్థితి. శిష్యులు కావాలన్నది అత్యున్నతుడైన యేసు కోరిక. ఆ కోరిక తీర్చే శిష్యులముగా మనం ఎదగాల్సిందే. అలా ఎదిగే వారందరూ పరలోక ద్వారం తెరవగలరు.. మూయగలరు. అందుక్కారణం – పరలోకపు తాళంచెవి ఆయన శిష్యులకే లభిస్తుంది. నేడు అది మనకూ లభిస్తుంది. అందుకు ఆయనకు శిష్యులమైతే చాలు.

'ప్రభూ నీ సేవకుల కొరకు, వారి కుటుంబాల కొరకు ద్వారాలు తెరవండన్నది' నా ప్రార్ధనలో ఓ అంశం అన్నారు బిషప్ ఎం.ఎ.పాల్.

❑ దావీదు కొన్ని పాపాలు చేసినా ఆయన హృదయం మాత్రం దేవునిలో యథార్థంగా ఉండబట్టే దేవుడాయన్ని క్షమించారు.. వాడుకొన్నారు. ఈ విషయంలో రకరకాలుగా చెప్పబడుతున్నా.. నేనలా చెప్పలేను. అది దేవునికి సంబంధించిన అంశం. దావీదు నా ఇష్టానుసారుడు అని దేవుడే చెప్పాడు. గమనించాలి. సేవలో ఇలాంటివెన్నో విమర్శలు మనకూ ఎదురుకావొచ్చు జాగ్రత్త అన్నారు బిషప్ ఎం.ఎ.పాల్. ఒకప్పుడు ఎగిరే ధూళిలాంటి వారము అంటుంటాం. ఇప్పుడు మనల్ని కదలని స్థిరమైన బండమీద నిలబెట్టి స్థిరపరచాడు దేవుడు. దేవుడు మనల్ని నమ్మాడు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకొనేందుకు నిరంతరం కృషి చేయాలి. ప్రతి జనరేషన్‌లోను ఆయన నమ్మకస్తులను వెదకుతుంటారు.. దొరికిన వారిని వాడుకొంటారు. ఆ నమ్మకత్వాన్ని కాపాడుకొనువారు ధన్యులు.

## శిష్యులే ఏకీభవించగలరు

నేటి దినాల్లో భార్యాభర్తలే ఏకీభవించలేకుండుట చూస్తుంటాం. అదే యేసుకి శిష్యులైతే చాలు. వారెప్పుడూ ఏకీభవించి పరిచర్య చేస్తారు.. ప్రార్థనా చేస్తారు. ఏకీభవించినవారెన్ని విధాలుగా దీవించబడి సేవ చేస్తారో అన్న దానికి బైబిల్లో ఎన్నో రుజువులు కనబడతాయి. అలా ఏకీభవించినవారు ఇద్దరు ముగ్గురున్నా చాలు అన్నారు దేవుడని బిషప్ ఎం.ఎ.పాల్ గుర్తుచేసారు.

శిష్యులముగా మారితే ధన్యులం కాగలము. ధన్యులైన వారికే పరలోక తాళం చెవిని దేవుడిస్తారని గుర్తుచేస్తూ.. అందరం ఏకీభవిస్తూ దేవుని పరిచర్య జరిగిద్దామన్నారు బిషప్ ఎం.ఎ.పాల్. చివరగా.. మన పాపాల్నే క్షమించమని దేవున్ని వేడుకొనే స్థితిలోనే ఉన్నామా? లేక ఇతరుల పాపాల్ని క్షమించగలిగే అత్యున్నత స్థితికి ఎదిగామా అన్నది ఎవరికి వారే పరీక్షించుకుందామన్నారాయన.

నూతన సంవత్సరమని కాదుగాని మరొక సంవత్సరంలోనికి నూతన నిర్ణయాలతో ప్రవేశిద్దామని చెప్పారు బిషప్ ఎం.ఎ.పాల్

విశాఖలో లక్షమంది, దేశంలో కోటిమంది సేవ బలంగా జరిగేట్లు ప్రార్థించేవారు ఉండాలన్నది నా కోరిక అన్నారు బిషప్ ఎం.ఎ.పాల్.

# శిల్పారామం 'నైట్‌బజార్' అధ్యక్షులు కట్టా జాకబ్‌రాజ్ ఆధ్వర్యంలో 'క్రిస్మస్'

శిల్పారామం, హైద్రాబాద్ : బ్రదర్ కట్టా జాకబ్ రాజు క్రైస్తవనాయకులేగాక సేవకు సహకారులు. 'నైట్‌బజార్' వర్తక సంఘాధ్యక్షులు కూడాను. క్రిస్మస్ సందర్భంగా ఆరాధన జరిపారు. తదనంతరం అందరికీ నూతన వస్త్రాలు పంపిణీ చేసారు.





# బైబిల్ నందు వ్రాయుబడని కొన్ని ప్రముఖ స్త్రీల పేర్లు

### (ఆసక్తిగలవారికి మాత్రమే!)



బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల
చర్చ్ ఆఫ్ క్రైస్ట్
చీపురుపల్లి, విజయనగరం.

1. కయీను భార్య .......... : కాల్మనా ('గోల్డెన్ లెజెండ్' అను గ్రంథమునుండి)
2. హానోకు భార్య .......... : ఎడ్నా ( హానోకు దేవునితో నడచినవాడు)
3. నోవహు భార్య .......... : ఎమ్జారా ('ది బుక్ ఆఫ్ జూబ్లీస్' అను పుస్తకమునందు)
4. తెరహు భార్య .......... : అమే తొలియాబేత్ ('తల్మూద్' గ్రంథము నుండి) ( ఈమెయే అబ్రహాము తల్లి)
5. లోతు .................. : జఫేర్ (ఉప్పు స్తంభముగా మారిన స్త్రీ)
6. ఫోతిఫర్ భార్య ......... : జులైకా (లేక) జులైఖా ( 16వ, శతాబ్దపు గ్రంథమొకటి చెప్పుచున్నది)
7. మోషే భార్య ........... : తర్బీస్ (ఒక నల్లజాతి స్త్రీ : సంఖ్యా కాం.12అ॥) యూదుల చరిత్రకారుడు 'జోసిఫస్' విరచితం)
8. యోబు భార్య .......... : సిటిస్ మరియు దీనా ('సోర్స్ ఆఫ్ అపోక్రిఫల్ సెప్టిమెంట్ ఆఫ్ జాబ్ గ్రంథ రాజము నుండి)
9. మానోహ భార్య ......... : జెలెఫినెత్ (సమ్సోనుకు తల్లి) ('తల్మూద్' గ్రంథము నుండి; ఈమె ప్రార్థనాపరురాలు)
10. యెఫ్తా కుమార్తె ........ : సీలా (అవివాహిత, ఏకైక కుమార్తె & సౌందర్యరాశి)
11. యెష్షయి భార్య .........: నెజ్‌బెత్ లేదా నిజవిత్ (యూదా మత గ్రంథమైన 'తల్మూద్' నుండి; ఈమెయే దావీదు తల్లి)
12. షేబా దేశపు రాణి ......: మకెడా ('షేబా' అనగా ప్రమాణము – ఇది యామె దేశనామము)
13. పిలాతు భార్య.......... : క్లౌడియా / ప్రోకాల (సంపన్న కుటుంబీకురాలైన యీమె సామాన్యుడయిన పిలాతును ప్రేమించి పెండ్లియాడినది. అతడు అంచెలంచెలుగా ఎదిగి పదవులనధిరోహించుటకు ముఖ్యకారకురాలైనది)

### బ్రదర్ ఉపేందర్ & బిషప్ ఎం.ఎ.పాల్ ప్రసంగాలతో

# లోకరక్షకుని సువార్త మహాసభలు



బ్రదర్ ఉపేందర్



బిషప్ ఎం.ఎ.పాల్



బ్రదర్ మూర్తిజేమ్స్




<u>ఆరిలోవ, విశాఖ :</u> స్థానిక యేసుక్రీస్తు ప్రార్ధనా మందిరము అధినేత బ్రదర్ మూర్తి జేమ్స్ ఆధ్వర్యంలో 'లోకరక్షకుని సువార్త మహాసభలు' డిసెంబర్, 25,26,27 తేదీల్లో జరిగాయి. బ్రదర్ ఉపేందర్ (హైద్రాబాద్) మొదటి రెండు రోజులు వాక్యమందించారు. చివరిరోజు బిషప్ ఎం.ఎ.పాల్ (విశాఖ) వాక్యమందించగా స్థానిక కాపర్లు సహకారముతో సభలు జరిగాయి. క్రైస్తవేతర కుటుంబాలను పాల్గొనేట్లు చేయుటలో బ్రదర్ మూర్తిజేమ్స్ ఆధ్వర్యంలో విశ్వాసుల పాత్ర ఎన్నదగింది. డినామినేషన్ల బేధం లేకుండా అందరూ పాల్గొన్నారు.

## క్యుయంబి చర్చ్, విశాఖపట్నం.

## క్రీస్తు శకం 2017 నూతన సంవత్సర

# శుభాకాంక్షలు




<u>కూర్చున్నవారు (ఎడమవైపు నుంచి) :</u> సి.హెచ్.కుమార్ ప్రకాశ్ (సెక్రటరి), రెవ.జి.విజియా (పాస్టర్), టి.ఐజక్ (ప్రెసిడెంట్), హెచ్.ప్రేమ్‌కుమార్ (పాస్టర్ ), ఎం.డి.వి.ప్రసాద్ (ట్రెజరర్),
<u>నిల్చున్నవారు (ఎడమవైపు నుంచి) :</u> కె.ఇశ్రాయేలు (వైస్ ప్రెసిడెంట్), బి.వి.ప్రసన్నకుమార్ (కౌన్సిల్ మెంబర్), బి.రాజారావు (జాయింట్ ట్రెజరర్), కె.దేవసహాయం (కౌన్సిల్ మెంబర్), ఎస్.సాల్మన్ విజయ్‌కుమార్ (కౌన్సిల్ మెంబర్), జి.జాన్ సుధాకర్ (జాయింట్ సెక్రటరీ), జి.భాస్కర రావు & టి.ఆశీర్వాదం (కౌన్సిల్ మెంబర్లు).





క్రీ.శ. 2017 నూతన సంవత్సర

# శుభాకాంక్షలు

జి.శామ్ సుందర్, ప్రశాంతి దంపతులు
ఆంధ్ర బాప్టిస్ట్ చర్చ్, విశాఖ -1.

# దేశవ్యాప్తంగా.. జీసస్ సేవ్స్ మినిస్ట్రీస్ బిషప్ జాషువా ఆధ్వర్యంలో సెమినార్స్

హైద్రాబాద్ : బిషప్ జాషువా ఢిల్లీ, ముంబై, రాంచి, హైద్రాబాద్‌లలో వరుసగా సెమినార్లు నిర్వహించారు. ఎడతెరిపిలేని ప్రయాణాలు చేస్తూ సేవకులను బలపరచుట ఆయన సేవలో ముఖ్యభాగం. సెమినార్లు జరిగిన తర్వాతి రోజుల్లో విశాఖలో క్రిస్మస్ ఆరాధన జరిపారు. మరలా ముంబై వెళ్లి క్రిస్మస్ ఆరాధన జరుపుటతోబాటు అక్కడ వస్త్రాలు పంపిణీ చేసారు. దేశం నలుచెరగులా సేవలను విస్తరిస్తూ.. సేవకులను బలపరుస్తూ సెమినార్లు, సువార్త సభలు నిర్వహిస్తున్న బిషప్ జాషువా దంపతులను బట్టి దేవుని స్తుతిస్తుంటారు సేవకులు. వారి కొరకు ప్రార్థనలూ చేస్తారు.



వస్త్రాలు అందిస్తున్న బిషప్ జాషువా





# మిరకిల్ క్రిస్మస్



బ్రదర్ సామ్యూల్ కర్మోజి

విశాలాక్షినగర్ డిసెంబర్ 25, విశాఖపట్నం : విశాఖలో బ్రదర్ సామ్యూల్ కర్మోజి ఉదయం 6గం।। నుంచి 8:30 గం।।ల వరకు క్రిస్మస్ ఆరాధన జరిపారు. స్థానిక రెవెన్యూ పార్క్ వేదికగా జరిగిన ఈ క్రిస్మస్ ఆరాధనలో యేసుక్రీస్తు తన్నుతాను ఎంతగా తగ్గించుకొని భువికి వచ్చారో.. సేవ ఎలా చేసారో విశదీకరించారు. అలాగే మనంకూడా తగ్గించుకొని బ్రతకాలన్నారు. ఆ విధంగా జీవిస్తే మనల్నిబట్టి దేవునికి మహిమ కలుగుతుందన్నారు. అందుకు సంబంధించిన ఉపమానాలతో సంఘస్తులను బలపర్చారు.

## కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన సామ్యూల్ కర్మోజి

సాధారణంగా క్రిస్మస్ ఆరాధనలు డిసెంబర్ 24 తేదీ అర్ధరాత్రితో మొదలౌతాయి. ఆ తర్వాత 25న సంఘాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గం।।, ఆపై కూడా జరుగుట మనకు తెలిసిందే! తెలుగు రాష్ట్రాలో ప్రతీ ప్రాంతంలో ఇదే విధంగా క్రిస్మస్ జరుపుతారు. అయితే, సామ్యూల్ కర్మోజి అందుకు భిన్నంగా ఉదయం 6నుంచి 8:30గం।। వరకు జరిపారు. ఇది విశ్వాసులకు అన్ని విధాల మంచిదంటున్నారు విన్నవారు. ఎందుకంటే.. క్రిస్మస్ నాడు ఉదయానికే ఆరాధన ముగించుకొంటే, ఆ తర్వాత ఆ ఆనందాన్ని క్రైస్తవేతరులైన తమ స్నేహితులకు, బంధువులకు కనబరుస్తూ వారిని వలుకరించే అవకాశం విశ్వాసులకు ఉంటుంది. తద్వారా తమ సంతోషాన్ని వ్యక్తపరచే సదవకాశం విశ్వాసులకు లభిస్తుంది. దూర ప్రాంతాల్లోనున్న తమ వారిని సహితం దర్శించి వారిని పలుకరించే అవకాశం విశ్వాసులకు పుష్కలంగా లభిస్తుంది. ఆ రోజంతా మన ఆనందాన్ని మనవారితోనే గడిపేందుకు క్రిస్మస్ ఆరాధనలు సాగితే ప్రయోజనం ఏముంటుందన్న ప్రశ్న ఇప్పటికే చాలామంది విశ్వాసుల్లో గూడుకట్టుకొని ఉంది. దానికి జవాబేమో అన్నట్లుంది బ్రదర్ సామ్యూల్ కర్మోజి క్రిస్మస్ ఆరాధన వేగంగా ముగించుట. బ్రదర్ సామ్యూల్ కర్మోజి ఆ విధంగా తమచే ఆరాధనలు జరుపబడే స్థలాల్లో కూడుకొన్న విశ్వాసులందర్నీ ఒకేచోటకు చేర్చి క్రిస్మస్ జరుపుతున్నారు. ఇది తెలిసిన విశ్వాసులెందరో ఆయన ఆలోచన.. ఆచరణను అభినందిస్తున్నారు. అనేకమంది విశ్వాసులు తమసునడిపే సేవకులూ అలా చేస్తే బాగున్ను అన్న అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు.



- బైబిలు కాలేజీల్లో ఇస్తున్న డిగ్రీలు, డాక్టరేట్లు ఎంతవరకు ఉపయోగం?!
- తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖులుగా గుర్తింపబడుతున్న ఎందరికో ఓ కాలేజీవారు డాక్టరేట్లు ఇచ్చారా?
- అసలు బైబిల్ కాలేజీలు ఇస్తున్న డిగ్రీలకు విలువుంటుందా? ఉంటే అవి ఎలాంటి కాలేజీలై ఉండాలి?

## బౌన్సర్ల (బాడీగార్డుల) మధ్య బోధకులు!

తదితర విషయాలపై సంచలనాత్మక వివరణలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో.

# క్యాంపస్ క్రిస్మస్

డిసెంబర్ 22, తగరపువలస, విశాఖజిల్లా : 'క్రైస్ట్స్ కేర్ ఎన్ క్యూర్' అధినేత బిషప్ ఎం.మోహనరావు ప్రతీయేటా జరిపే 'క్యాంపస్ క్రిస్మస్'ను ఈ యేటా జరిపారు. స్థానికులతోబాటు, తమ ఆధ్వర్యంలో నడిచే షాలోమ్ స్కూల్ విద్యార్థులు, పరిసర ప్రాంత కాపర్లు, విశ్వాసులు పాల్గొన్నారు. బిషప్ ఎం.ఎ.పాల్ వాక్యమందించగా స్థానిక సర్పంచ్ గ్రీటింగ్స్ తెలిపారు. కాపర్లకు, స్కూల్ టీచర్లకు, విశ్వాసులకు వస్త్రాలు అందించారు బిషప్ ఎం.మోహనరావు దంపతులు.





# CALVARY BAPTIST CHURCH



Allipuram, Visakhapatnam, Andhra Pradesh, Ph. 0891- 2502806

e-mail: calvarybaptistchurch@rediffmail.com; web: www.cbchurchvizag.com

## We wish you a Happy Prosperous New Year 2017

**About our Church in nut shell:** Our Church was established in the year 1948. Our motto is "WE PREACH CHRIST CRUCIFIED". All these years we were sincerely upholding out motto by conducting daily, monthly and yearly outreach programmes. Also we support and extend the financial help to various organizations involved in Missions / Evangelical works., as part of our social responsibility and we give monthly pension to the poor, conduct free Medical camps, Education help to poor students etc., We have established around 21 Branch Churches.



| Rev. D.J. PRAVEEN CHANDU | Rev. G. JOHN PETER | Rev. G. YESUPADAM | Rev. N. VARUN DEEPAK | Rev. M. NARAYANA RAO | Mrs. P. SUMATHI PRASAD | Mr. N. SRINIVASA RAO | Mr. T. PRABHU JAYA KUMAR | Mr. P. D. DEENA KUMAR | Mr. M. J. GIDEON RAJU | Mr. M. RAJARATNAM |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Pastor | Pastor | Pastor | Pastor | President | Vice-President | Secretary | Jt. Secretary | Treasurer | Jt. Treasurer | Deacon |


క్రిస్మస్ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ.. నూతన సంవత్సర శుభాకాంక్షలనూ డా.పి.జె.స్టీఫెన్ పాల్ ఇలా అందించారు.
దాన్ని యథాతదంగా పాఠకులకు ఇలా అందించాం - ఎడిటర్

Wishing you a wonderful Christmas
The reason is
As Jesus came to give "Wonderful" - Joy
As Jesus came to be "Counsellor" - Your Best Friend
As Jesus came to be "Mighty God" - Your Strength, Refuge, Trust!
As Jesus came to be "Everlasting Father" - Always being there for you
As Jesus came to be "Prince of Peace" - Your Saviour gives peace in every situation.
May the joy of Christmas give you key to every closed door;
light to dispel any darkness in your life and
May God grant you peace and favour.




God is our strength.
Let Him be the strong foundation of our life
so that we will not stumble when things go bad.
Do not be afraid to face life.
This New Year has a lot of promises for us.
Trust God and everything will be fine.
May the God bless you and your family
with prosperity, good health and
happiness in New Year.




**P.J.S. PAUL**
**&**
**FAMILY**



www.pjspaul.org / www.lifechangingrevivaltv.com / YOUTUBE.COM/user/RevPJStephenPaul.

"యెహోవా, సంవత్సరములు జరుగుచుండగా
నీ కార్యము నూతన పరచుము" – హబక్కూకు 3:2



ప్రియమైన క్రైస్తవనాడు పాఠకులకు
శుభాబివందనాలు 2017 సం॥
మీ అందరికి శ్రేయస్కరముగ,
దీవెన కరముగ సంతోషకరముగా,
ఆనందమయముగా ఉండాలనికోరుతూ...

*I wish you a Happy and Prosperous New Year*

**May God Bless you all**



**Rev. M. NARAYANA RAO**
President
Calvary Baptist Church
Visakhapatnam - 4



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.